


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

సోమవారం। 28 జూలై 2025

పేజీలు 8





# రాయలసీమలో మాధవ్ 'సారథ్యం'లో యాత్ర



- నేడు నంద్యాల జిల్లాకు..రేపు కర్నూలు జిల్లాకు
- పార్టీకి కొత్త జవసత్వాలు తీసుకువచ్చేలా పర్యటనలో ఏర్పాట్లు
- సంఘ్ పరివార్ సంస్థలలో సమావేశం కానున్న భాజాపా నూతన అధ్యక్షుడు
- కీలకమైన నేతలు పార్టీలో చేరినా బలపడలేని భాజాపాకు కొత్త శక్తిని తెస్తారా..?
- కొత్త నేతలను ఆకట్టుకుంటారా..?

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** భారతీయ జనతా పార్టీ (భాజపా) రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా 'సారథ్యం' తీసుకున్న పివిఎన్ మాధవ్ సారథ్యం పేరుతో రాష్ట్ర పర్యటన రాయలసీమ నుండి ప్రారంభించడం వెనుక రాజకీయ వ్యూహమేదైనా ఉందా? అన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

మిగతా 2లో




# రాయలసీమలో మాధవ్ 'సారథ్యం'లో యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ పగ్గాలు చేపట్టిన వెంటనే పార్టీని పటిష్టం చేసుకునే పనిలో పడ్డ మాధవ్ రాయలసీమకు ప్రాధాన్యత ఇవ్వడం ఆలోచించాల్సిన అంశంగానే కనిపిస్తోంది. మాధవ్‌కు ముందు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా పని చేసిన దగ్గుబాటి పురందరేశ్వరి తొలి రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేసినా ఆ తర్వాత కార్యక్షేత్రంలో కనిపించలేదన్న అసంతృప్తి పార్టీ కేడర్‌లో ఉంది. 2024 ఎన్నికలకు ముందు తెదేపా ఎన్డీఏ కూటమిలో చేరిన ఫలితంగా కుదిరిన పొత్తులో భాజపా రాష్ట్రంలో మంచి ఫలితాలనే మూటకట్టుకుంది. తెదేపా, జనసేన, భాజపా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాయి. 2014లోనూ ఇదే జరిగింది. అప్పుడు తెదేపాతోపాటు భాజపా కూడా అధికారంలో భాగస్వామి అయ్యింది. అయితే, మధ్యలోనే బంధం తెగిపోయింది. 2019 ఎన్నికల్లో ఎవరికి వారే పోటీ చేశారు. అప్పుడు వైకాపా అధికారంలోకి వచ్చింది. తిరిగి 2024లో కూటమిగా మారిన పార్టీలకు ప్రజలు పట్టం కట్టారు. భాజపా కూడా ఇప్పుడు ఏపిలో ప్రభుత్వంలో భాగస్వామిగా మారింది. కూటమిలో భాగస్వామి అయితేనే భాజపా గెలుస్తోందన్నది వాస్తవం. గతంలో ప్రభుత్వంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో బలపడేందుకు పార్టీ పెద్దలు శ్రద్ధ చూపించకపోవడంతో ఏపిలో పార్టీ బలపడలేకపోవడానికి కారణంగా పార్టీ శ్రేణులు చెప్పుకున్నాయి. 2019 ఎన్నికల్లో పార్టీకి చెప్పుకోతగ్గ స్థాయిలో ఓట్లు రాకపోవడం ఆ పార్టీ ఇంకా వేళ్లూనుకోలేదన్నది స్పష్టమైంది. ఇప్పుడు మళ్లీ అధికారంలో భాగస్వామి అయిన నేపథ్యంలో రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసుకోవడం అవసరమని కేంద్రపార్టీ నిర్ణయించిందన్నది ఆర్‌ఎస్‌ఎస్‌తో అనుబంధం ఉన్న మాధవ్ ఎంపికతో స్పష్టమైంది. ఆయన తండ్రి చలపతిరావుకు కూడా సంఘ్‌కు చెందిన వివిధ క్షేత్రాలతో సంబంధం ఉండేదన్నది తెలిసిందే. ఇప్పుడు రాష్ట్ర భాజపా అధ్యక్షుడిగా ఎన్నికైన మాధవ్ భుజస్కంధాలపై పెద్ద భారమే ఉంది. అదే పార్టీని బలోపేతం చేసుకోవడం. పార్టీ కేడర్‌కు మార్గనిర్దేశం చేయడం. అందుకోసమే ఆయన రాష్ట్ర పర్యటన ప్రారంభించారు.

రాయలసీమలో పార్టీ బలహీనంగా కనిపిస్తున్నా ఇక్కడి కీలకమైన నేతలు చాలా మంది భాజపా తీర్థం పుచ్చుకున్నారు. అయితే అందులో చాలా మంది భాజపాను వీడి వెళ్లారు. రాజ్యసభ సభ్యుడు, పారిశ్రామిక వేత్త టి.జి.వెంకటేష్, సిఎం రమేష్ లాంటి నేతలు ఇప్పటికీ భాజపాలో కొనసాగుతున్నా గతంలో పార్టీలో చేరిన ఆళ్లగడ్డకు చెందిన గంగుల ప్రతాపరెడ్డి, నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి, ఆయన కుమార్తె ప్రస్తుత నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి లాంటి రాయలసీమకు చెందిన కీలకమైన నేతలెందరో పార్టీలో చేరినా కొంత కాలమే పార్టీలో కొనసాగారు. కీలకమైన నేతలు పార్టీలో చేరినా రాయలసీమలో పార్టీ గ్రామీణ ప్రాంతాలకు విస్తరించలేకపోయింది. అయితే, రాయలసీమ అభివృద్ధి కోసం భాజపా పూర్వం విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించింది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యం పెంచాలంటూ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సారథ్యంలో రాయలసీమలో పాదయాత్ర నిర్వహించింది భాజపా. ఆ తర్వాత శాంతికోసం-నీటి కోసం పేరుతో నిర్వహించిన పాదయాత్రలో బహిరంగంగా తుపాకులను పట్టుకుని తిరగడాన్ని ప్రభుత్వం నిషేధించింది. ఆ తర్వాత కూడా అనేక సమస్యలపై పాదయాత్రలు చేసిన భాజపా. రాయలసీమ నేతలు చిలకం రామచంద్రారెడ్డి, కె.కపిలేశ్వరయ్యలు పాదయాత్ర చేసిన వారిలో ఉన్నారు. కెసి కాలువ వెంట మాజీ జిల్లా అధ్యక్షుడు పిట్టం ప్రతాపరెడ్డి కూడా పాదయాత్ర చేశారు. పాదయాత్రల కారణంగా అనేక సమస్యలకు పరిష్కారం దొరికినా ప్రజల్లో సుస్థిరమైన స్థానం సంపాదించుకోలేక పార్టీ కేడర్ చతికిలపడింది. అనుకూలమైన పరిస్థితులను అనువుగా మలచుకోవడంలో పార్టీ నాయకత్వం విఫలమైంది.

ఇప్పుడు నూతన అధ్యక్షుడు మాధవ్ తన రాష్ట్ర పర్యటనను రాయలసీమ నుండే ప్రారంభించడంతో పార్టీ కేడర్‌కు కొత్త ఆశలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో కూటమిగా అధికారంలో ఉన్న సమయంలోనే పార్టీని కిందిస్థాయికి తీసుకెళ్లాలని కేడర్ కోరుతోంది. రాయలసీమలో పార్టీని బలోపేతం చేసుకోవడం పెద్ద కష్టమేమీ కాదని, అనేక సమస్యలతో ఇక్కడి ప్రజలు సతమతమవుతున్నారని, వాటిపై దృష్టి సారించగలిగితే జనంలోకి వెళ్లడం పెద్ద కష్టమేమీ కాదన్నది పార్టీ శ్రేణులు చెప్పుకుంటున్నాయి. బలమైన శ్రేణులున్న రాయలసీమలో పార్టీని బలోపేతం చేసుకునేందుకు మాధవ్ ప్రయత్నించబోతున్నారన్నది ఆయన పర్యటన తీరు స్పష్టం చేస్తోంది. మళ్లీ రాయలసీమలో కీలకమైన నేతలను ఆకట్టుకునేలా మాధవ్ పర్యటనను మలచుకుంటున్నారన్నది స్పష్టమవుతోంది. సంఘ్ పరివార్ సంస్థలకు భాజపా శ్రేణులను దగ్గర చేసేందుకు ఈ పర్యటనలో ఆయన ప్రత్యేక సమయం కేటాయిస్తున్నట్లు తెలుస్తోంది. పర్యటనలో భాగంగా అవసరమైతే ఆర్‌ఎస్‌ఎస్ నిర్వహించే గంట సేపు శాఖలకు స్వయంగా హాజరు కావాలని ఆయన నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. భాజపా రాష్ట్ర చరిత్రలో అధ్యక్షులైన వారు జిల్లాల పర్యటనల్లో ఆర్‌ఎస్‌ఎస్ శాఖకు వెళ్లేలా కార్యాచరణ రూపొందించుకున్న వారెవరూ కనిపించలేదన్నది వాస్తవం. దీంతోనే ఆయన ఎంత ముందుచూపుతో వ్యవహరించబోతున్నారన్నది స్పష్టంగా చెప్పారు. రాష్ట్రంలో బలపడేందుకు తన ప్రాధాన్యతలేమిటన్నది ఆయన పర్యటన తీరు స్పష్టం చేస్తోంది.

రాయలసీమ జిల్లాలకు తాగు, సాగునీటి సమస్య ఇప్పటికీ వేధిస్తోంది. వైకాపా ప్రభుత్వం 44వేల కోట్ల రూపాయలతో రాయలసీమ దుర్భిక్ష నివారణ పథకాన్ని తెరమీదకు తీసుకువచ్చి సంగమేశ్వరం వద్ద రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇందు కోసం అనుమతులు లేకుండానే పనులు ప్రారంభించింది వైకాపా ప్రభుత్వం. తెలంగాణా ప్రభుత్వం దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసి ఎన్జీటీలో ఫిర్యాదు చేయడంతో అది ఆగిపోయింది. కృష్ణానదిలో వరదనీటి ప్రవాహం రోజులు తరిగిపోతున్న నేపథ్యంలో కాలువలు వెడల్పు చేసి వరద ఉండే అతి తక్కువ రోజుల్లోనే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 44 వేల క్యూసెక్‌లకు బదులు 88వేల క్యూసెక్‌ల నీటిని మళ్లించాలన్నది తమ లక్ష్యంగా వైకాపా ప్రభుత్వం చెప్పుకుంది. అయితే ఎన్జీటి స్టే కారణంగా అది ఆగిపోయింది. ఇప్పుడు తెదేపా గోదావరి-కృష్ణా అనుసంధానం పేరుతో పోలవరం నుండి బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ వరకు నీటిని తీసుకువస్తామని చెబుతోంది. ఇందుకోసం 86వేల కోట్ల రూపాయలు ఖర్చవుతాయని అంచనా వేసింది. కేంద్ర జలశక్తి శాఖకు అనుమతుల కోసం అభ్యర్థించింది. అయితే, ఇది ఎప్పటికి పూర్తవుతుందన్నది ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల స్వరూపం చూస్తే ఎవరికైనా అనుమానం కలుగకమానదు. హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్, జిఎన్‌ఎస్‌ఎస్, కాలువల వెడల్పు పనులు, ఆర్డీఎస్, వేదవతి, గుండ్రేవుల లాంటి అనేక ప్రాజెక్టులు ఇంకా పూర్తి కాలేదు. వీటికి 10వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే ప్రాజెక్టుల నిర్మాణం పూర్తవుతాయన్న అంచనాలుండగా 86వేల కోట్ల రూపాయల ఖర్చుతో కొత్త ప్రాజెక్టు అవసరమా? అని నీటిపారుదలశాఖ రంగ నిపుణులు ప్రశ్నిస్తున్నారు. ముందు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఆ తర్వాత నదుల అనుసంధానంపై దృష్టి సారించాలని వారు చెబుతున్నారు. అయితే వీటిని ప్రభుత్వం పట్టించుకుంటున్నట్లు కనిపించడం లేదు. మాధవ్ తన పర్యటనలో వీటిపై దృష్టి సారిస్తారా? చూడాలి. రాష్ట్ర తొలి పర్యటనలో రాయలసీమకు వస్తున్న నేడు నంద్యాల జిల్లాలో, రేపు కర్నూలు జిల్లాలో పర్యటించబోతున్నారు. ఈ పర్యటనతో మాధవ్ రాజకీయంగా ఎలాంటి ఫలితాలను రాబట్టగలుగుతారో చూడాలి.

# రైతునగరం స్మశాన వాటికపై రచ్చ రచ్చ

- పోలీసులు వర్సెస్ గ్రామస్తులు
- ఇరువర్గాల నడుమ తీవ్ర వాగ్వివాదం
- శ్రావణిరెడ్డి రాకతో ఉద్రిక్తత
- స్మశాన వాటిక చుట్టూ కంచె
- పోలీసుల జోక్యంపై మంత్రి సీరియస్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల జిల్లా కేంద్రంలోని రైతునగరం స్మశాన వాటిక స్థలంపై ఆదివారం రచ్చ రచ్చ చోటు చేసుకుంది. పోలీసులకు, రైతునగరం గ్రామస్తులకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. ప్రముఖ వైద్యుడు డా. మధుసూదన్‌రావుకు ఆళ్ళగడ్డకు చెందిన కత్తి శ్రావణిరెడ్డికి మధ్య చోటు చేసుకున్న స్థల వివాదం వద్దకు ఆమె చేరుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. స్మశాన వాటిక, దోభిఘాట్ స్థలాల విషయంలో పోలీసుల జోక్యంపై మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. స్మశాన వాటిక చుట్టు రైతునగరం గ్రామస్తులు కంచె వేశారు. వివరాల్లోకి వెళ్లితే... రైతునగరంలోని రూ. 30 కోట్ల విలువైన స్థలంపై వివాదం సాగుతోంది. కత్తి శ్రావణిరెడ్డి తమ పూర్వీకుల స్థలమంటూ 5.61 ఎకరాలకు ముందుగా కంచె వేశారు. ఆ సమయంలో రైతునగరం గ్రామస్తుల ఫిర్యాదుతో పోలీసులు రైతునగరం స్మశాన వాటిక, దోభిఘాట్‌కు వేసిన కంచెను తొలగించాలని పోలీసులు ఆదేశించడంతో ఆమె తొలగించిన విషయం పాఠకులకు విధితమే. ఇదే సమయంలో కొద్దిరోజుల క్రితం శ్రావణిరెడ్డి మార్కెట్ యార్డు చైర్మెన్ గుట్టుపల్లె హరిబాబుపై కబ్జా ఆరోపణలు చేసిన విషయం పాఠకులకు విధితమే. ఈ క్రమంలో గవర్నర్ పేరుతో రిజిస్టర్ చేసిన రెండు స్థలాలకు సరిహద్దులు నిర్ణయించాలని గ్రామస్తులు ఆర్డీవోకు ధరఖాస్తు చేసుకున్నారు. దీనిపై నంద్యాల అర్బన్ తహశీల్దార్ కార్యాలయ రెవెన్యూ బృందం ఈ నెల 15న కొలతలు వేసేందుకు వెళ్ళారు. పోలీసులు జోక్యం చేసుకోవడంతో కొలతలకు బ్రేక్ పడిన విషయం పాఠకులకు విధితమే. ఆ తర్వాత రైతునగరం సచివాలయ అడ్మిన్ అమరనాథ్ స్మశాన వాటిక, దోభిఘాట్లకు హద్దులు చూపాలని తహశీల్దార్ కార్యాలయానికి ధరఖాస్తు అందజేశారు. ఈ నెల 16న మరోసారి రెవెన్యూ బృందం అక్కడికి వెళ్లి కొలతలు వేసి రెండు స్థలాలకు సరిహద్దులను నిర్ధారించారు. రెవెన్యూ బృందం ఎవరికి చెప్పకుండా కొలతలు వేయడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నెల 22న తహశీల్దార్ కార్యాలయం దీనిపై ఆర్‌సి.బి 451-2025 పేరిట ఎండార్స్‌మెంట్‌ను ఇచ్చారు. దీంతో ఆదివారం గ్రామస్తులంతా కలసి స్మశాన వాటికు, దోభిఘట్ల చుట్టు కంచెం వేసేందుకు వెళ్ళారు. విషయం బయటకు రావడంతో పోలీసులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. మరో వైపు ఎఎస్‌పి మంద జావలి అల్ఫోన్స్ సంఘటన స్థలం వద్దకు వెళ్లి విచారించారు. ఆ తర్వాత సీఐ ఈశ్వరయ్య అక్కడికి చేరుకొని వివాదాస్పద స్థలానికి కంచె ఎలా వేస్తారని గ్రామస్తులను ప్రశ్నించారు. అక్కడే ఉన్న హరిబాబుకు, సీఐకి మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. ఒక సమయంలో మంత్రి ఫరూక్ సూచనల మేరకే కంచె వేస్తున్నట్లు హరిబాబు సీఐకి స్పష్టం చేశారు. అయినా ఆయన కంచె నిర్మాణాన్ని నిలిపి వేయాలని చెప్పడంతో గ్రామస్తులకు, సీఐకి మధ్య తీవ్ర స్థాయిలో వాదోప వాదనలు చోటు చేసుకున్నాయి. స్థల వివాదంలో పోలీసుల జోక్యం పై మంత్రి ఫరూక్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. శ్రావణిరెడ్డికి గ్రామస్తులకు మధ్య కొద్దిసేపు వాగ్వివాదం చోటు చేసుకోవడంతో ఒక సమయంలో అక్కడ ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి కనిపించింది. గ్రామస్తులు కంచె వేసేందుకు నిర్ణయించుకోవడంతో ఆ ప్రక్రియ ముగిసే వరకు సీఐ ఈశ్వరయ్య చివరి వరకు ఉన్నారు. కోర్టులో కేసు నడుస్తుండగా కంచె వేయడాన్ని పోలీసులు తీవ్రంగా తప్పు పడుతున్నారు. అదే సమయంలో డా. మధుసూదన్‌రావు, తోట గోవిందు కుటుంబ సభ్యులకు కత్తి శ్రావణిరెడ్డికి మధ్య కోర్టులో వాజ్యం నడుస్తుండగానే ఆమె కంచె వేయడాన్ని గ్రామస్తులు ప్రస్థావిస్తున్నారు. ఆమెకు ఒక న్యాయం మాకు ఒక న్యాయం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. మరి కొద్దిరోజుల్లో కోర్టు తీర్పు వెలువ డనున్న నేపథ్యంలో భూ వివాదం రోజుకో వివాదం చెలరేగుతుంది. మరి రాబోయే రోజుల్లో ఎలాంటి మలుపు తిరుగుతుందో వేచి చూడాలి.


పోలీసులకు, గ్రామస్తులకు మధ్య వాగ్వివాదం దృశ్యం


స్థలం వద్ద భారీ పోలీసు బందోబస్తు


స్మశాన వాటిక చుట్టు కంచె వేస్తున్న దృశ్యం


స్థలం వద్ద రైతునగరం గ్రామస్తులు

# వరుణుడి కటాక్షం కోసం గంగమ్మకు పూజలు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని చిన్నమఖానంలో వెలసిన గంగమ్మకు ఎరువులు మరియు మందుల దుకాణాల అసోసియేషన్ ఆధ్వర్యంలో వరుణ కటాక్షం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగమ్మకు హోమం నిర్వహించి జలాబిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా మంగళహారతి, ప్రత్యేక పూజలు నిర్వహించి సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని మండల ప్రజల సుభిక్షంగా ఉండి అభివృద్ధి చెందాలని గంగమ్మను వేడుకున్నారు.అనంతరం మండల పురుగుమందులు ఎరువులఅసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, పురుగుమందులు ఎరువుల అసోసియేషన్ అధ్యక్షులు ఆదవేణి రవికుమార్, ఉపాధ్యక్షులు చంద్రమౌళీశ్వరరెడ్డి, ప్రధాన కార్యదర్శులు చల్లానాగరాజు యాదవ్, ప్రసాద్ రెడ్డి, సభ్యులు దస్తగిరి, రాజశేఖర్, వీరయ్య, బ్రహ్మయ్య, గోపాలకృష్ణ లతోపాటు భక్తులు పాల్గొన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో ఉన్న పోలీసు స్టేషన్లలో పోలీసులు రౌడీ షీటర్లు, నేర చరిత్ర గలవారు, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కౌన్సిలింగ్ ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. రౌడీ షీటర్లు, నేర చరిత్ర గలవారు, చెడు నడత కలిగిన వ్యక్తులు సత్ప్రవర్తనతో మెలగాలని పోలీసులు సూచించారు. నేర ప్రవృత్తికి స్వస్తి పలికి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తెలిపారు. నిరంతరం మీపై నిఘా ఉంటుందని తెలిపారు. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## 28న కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఈ నెల 28న సోమవారం ఉదయం 9:30 గంటలకు నంద్యాల జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ ధరఖాస్తులను జిల్లా కలెక్టరేట్‌కు వచ్చే అవసరం లేకుండా మీకోసం.ఏపీ.జీఓవి.ఇన్‌లో ఆన్‌లైన్ ద్వారా సమర్పించవచ్చని అన్నారు. ధరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్‌లైన్‌లో తెలుస్తుందన్నారు. లేదా టోల్‌ఫ్రీ నెంబరు 1100ను సంప్రదించాలని తెలిపారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రావాలని తెలిపారు. అధికారులందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని తెలిపారు.

# ఘనంగా అంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

**- స్వామివారిని దర్శించుకున్న నాయకులు**



స్వామివారిని దర్శించుకున్న వైకాపా నాయకులు

**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కామన్‌దొడ్డి గ్రామంలో శ్రీఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ ఆదివారం కన్నుల పండుగా జరిగింది. కొన్ని సంవత్సరాల క్రితం గుడికి ప్రాణప్రతిష్ఠ లేక నిర్మానుష్యంగా ఉండడం జరిగింది. అయితే వైకాపా పాలనలో ఎమ్మెల్యే బాలనాగరెడ్డి సహకారంతో తిరుమలతిరుపతి దేవస్థానం సహకారంతో దేవాలయానికి ప్రాణప్రతిష్ఠను చేపట్టడం జరిగింది. దీనితో గుడి పూర్తికావడంతో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠను గ్రామపెద్దలు సమక్షంలో విగ్రహ, ధ్వజస్తంబ ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి ఆకుపూజ, కలశాభిషేకం, కుంకుమార్చన, మహామంగళారతి వంటి పూజలు నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ఠకు అర్లబండ మఠం పీఠాధిపతులు మఠ్రిస్వామిలుతాత, హచ్చొళ్ళి పీఠాధిపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. అలాగే వైకాపా నాయకులు మాజీ తిరుపతి దేవస్థాన కమిటీ మెంబర్ సీతారామిరెడ్డి, మురళీరెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే తెలుగుదేశం నాయకులు దర్శించుకున్నారు.

# అక్రమ బదిలీలపై విచారణ జరిపించాలి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**

ఉమ్మడి కర్నూలు జిల్లాలో గత జూన్ నెలలో గ్రామ, వార్డు సచివాలయాల్లో జరిగిన అక్రమ బదిలీలపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు తగిన విచారణ జరిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల్లో వివిధ శాఖల్లో పని చేస్తూ 5 సంవత్సరాలు పూర్తి చేసుకుని సాధారణ బదిలీలకూ జివో నెంబరు 5ను విడుదల చేసిందన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పలువురు సచివాలయ ఉద్యోగులను జివోకు విరుద్ధంగా బదిలీ చేశారని ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యేల సిఫార్సులు తీసుకుని రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి లంచాలు తీసుకుని అనుకూలమైన వారిని అక్రమంగా బదిలీ చేశారని ఆరోపించారు. వీరిపై విచారణ జరిపి జివో 5ను సక్రమంగా అమలు చేయాలని లేనిపక్షంలో లోకాయుక్తకు ఫిర్యాదు చేస్తామని అన్నారు.

# టీడీపీతోనే సుపరిపాలన సాధ్యం.. గిత్త

**- విద్యుత్ శాఖ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం**
**- అధికారుల గైర్హాజర్ పై మెమోలు ఇవ్వండి**
**- దామగట్ల తొలి అడుగులో పాల్గొన్న ఎమ్మెల్యేను సన్మానించిన సర్పంచ్**



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సుపరిపాలన సీఎం చంద్రబాబుతోనేసాధ్యమని నందికొట్కూరు ఎమ్మెల్యేగిత్త జయసూర్య అన్నారు. ఆదివారం కూటమి ప్రభుత్వ పాలనలో తొలి ఏడాది విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా మండల పరిధిలోని దామగట్ల గ్రామంలో నిర్వహించిన"సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ మాధవరం సుశీలమ్మ, ఎంపీటీసీ తిప్పారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు ,నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందించినఅభివృద్ధి సంక్షేమంతోకూడిన సుపరిపాలనగురించి ఎమ్మెల్యే ప్రజలకుఇంటింటికి వెళ్లి వివరించారు. స్థానిక ప్రజలతో మమేకమై వారియోగక్షేమాలు అడిగితెలుసుకుంటూప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అందుతున్న తదితర వాటిపై ఆయన ప్రత్యేకంగా ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏదైనా సంక్షేమ పథకాలు అర్హత ఉండి లబ్ధిదారులకు అందకపోతే స్థానిక నాయకుల దృష్టికి తీసుకెళ్తే ఆ సమస్యలను పరిష్కరిస్తారని ప్రజలకు తెలియజేసారు.రాబోయే 4ఏళ్లలో రాష్ట్రాన్ని పునర్నిర్మించి, ప్రజలకు మరింత సుపరిపాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.తమవీధిలో నీటి సమస్య ఉందని కొళాయి ఏర్పాటు చేయాలని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అంగన్వాడీ కేంద్రంవద్ద విద్యుత్ ఫిజ్ లు కిందకు ఉన్నాయని,విద్యుత్ స్తంబాలు కిందకు వేలడాయని ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతోందని పిల్లల తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు.విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అలాగే అంగన్వాడీ కేంద్రం శిథిలా వ్యవస్థకు చేరుకొని కూలెందుకు సిద్ధంగా ఉందని వాటి మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మెల్యేను ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటేశ్వరమ్మ , అంగన్వాడీ కార్యకర్త ప్రభావతి కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ అంగన్వాడీ కేంద్రాన్ని పంచాయతీ కార్యాలయంలోకి మార్చుకోవాలని సూచించారు. విద్యుత్అధికారులుగైర్హాజరుకావడంతోఎమ్మెల్యేసీరియస్ అయ్యారు. విద్యుత్ అధికారులకు ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారని ఆగ్రహంచెందారు.అధికారులపై ఉన్నతధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి ,టీడీపీ సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి,మిడుతూరు మండల టీడీపీ నాయకులు కాతా రమేష్ రెడ్డి, దామగట్ల టీడీపీ నాయకులు మాధవరం రత్నం, సంజన్న, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం శర్మ, ఏపీయం శ్రీనివాసులు, ఈ ఓ ఆర్ డి ఎస్.వి రంగనాయకులు ,వీఆర్వో రంగన్న, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని బైపాస్ రోడ్డు నిర్మాణంలో నాణ్యత లోపం



హైవే రోడ్డును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

**ఆదోని, మేజర్‌న్యూస్ :** ఆదోనిలో నెట్టేకల్ క్రాస్ ఆంజనేయస్వామి విగ్రహం నుండి ఆలూరు రోడ్డు వరకు నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు పనుల్లో నాణ్యత పూర్తిగా లోపించిందని సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశులు, రాధాకృష్ణలు పేర్కొన్నారు. ఆదివారం ఆలూరు రోడ్డులో నిర్మిస్తున్న నేషనల్ హైవే రోడ్డును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఆలూరు రోడ్డు పనుల్లో నాణ్యత పూర్తిగా లోపించిందని, నేషనల్ హైవే అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు లేకుండా పనులు జరుగుతున్నాయన్నారు. రూ. 150కోట్ల నిధులతో జరుగుతున్న పనుల పర్యవేక్షణ చాలా లోపంగా ఉందన్నారు. రోడ్డు నిర్మాణంలో వాడాల్సిన కంకర, తారు సరైన మోతాదులో వాడడం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఆదోని సబ్ కలెక్టర్ జోక్యం చేసుకొని రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించే పద్ధతిలో తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు రామాంజనేయులు, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, మండల కార్యదర్శి లింగన్న, పట్టణ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తిప్పన్న, వీరారెడ్డి, రామాంజనేయులు, జె రామాంజనేయులు పాల్గొన్నారు.

# చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**- కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు**
**- 25 మోటర్ సైకిళ్లు, 19 క్వాటర్ సీసాలు స్వాధీనం**



కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో, కొత్తపల్లి మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో కార్డెన్ సర్చ్ నిర్వహించి పత్రాలు లేని మోటర్ సైకిళ్ళు, క్వాటర్ సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం పోలీసు ఉన్నతాధికారులఆదేశాల మేరకు కృష్ణాపురం, గువ్వలకుంట్ల గ్రామాలలో సిబ్బందితో కలిసి సిఐలు రాము, సురేష్ కుమార్ రెడ్డి కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐలు మాట్లాడుతూ జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కృష్ణాపురం, గువ్వలకుట్ల గ్రామాలలోఅనుమానితఇళ్ళలోసోదాలు నిర్వహించామన్నారు. సరైన పత్రాలు లేని 25 మోటర్ సైకిళ్ళను, 19 క్వాటర్ సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. రౌడి షీటర్లు, అనుమానితులు, నేర చరిత్ర గల వారి ఇల్లను ప్రత్యేకంగా తనిఖీ చేశామన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించామన్నారు. రౌడి షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి నేరాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించామన్నారు. సైబర్ నేరాలు, ఫోక్సో చట్టం, బాల్యవివాహాలు, మాదక ద్రవ్యాలు వాటి వల్ల కలిగేనష్టాల గురించి వివరించామన్నారు. రోడ్డు భద్రత, సిసి కెమెరాలు ఏర్పాటుపై అవగాహన కల్పించామన్నారు.శక్తి యాప్, టోల్‌ఫ్రీ నంబర్ల ప్రయోజనాలను ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి, అనుమానితుల గురించి 112 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. నేర నియంత్రణ కోసం కార్డెన్ సర్చ్ ఆపరేషన్ లు నిరంతరం జరుగుతాయన్నారు. నేర నియంత్రణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పగిడ్యాలలో బ్రెయిన్ స్ట్రోక్ తో వ్యక్తి మృతి

**- మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే**

**పగిడ్యాల మేజర్ న్యూస్ :**

మండల కేంద్రమైన పగిడ్యాల గ్రామానికి చెందిన పగడం సుంకన్న బ్రెయిన్ స్ట్రోక్‌తో ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ కోలుకోలేక శనివారం రాత్రి మృతి చెందాడు.సుంకన్న మృతి విషయాన్ని తెలుసుకున్న నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య హుటాహుటిన గ్రామానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచిస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పూల్యాల రాజశేఖర్ రెడ్డి, ఒగిలి శ్రీనివాసులు, పగడం శేఖర్, పాండు బోయ, చిన్నారాముడు, బాబు, చిన్న , ఉసేన్నయ్య, స్వాములు , రమణ, చిన్న, లక్ష్మాపురం టిడిపి నాయకులు బూసిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అనసూచిత జాతుల సంక్షేమ కమిటీ లో ఎమ్మెల్యే కి చోటు..!

**- సన్మానం చేసిన మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ - అభినందనలు తెలిపిన టీడీపీ కన్వీనర్ కాతా**



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** అనసూచిత జాతుల సంక్షేమ కమిటీ సభ్యుడిగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ను కూటమి ప్రభుత్వం నియమించింది. ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ, శాసన మండలి సభ్యులతో 2025-26 సంవత్సరానికి గాను 12 మంది చైర్ పర్సన్ లతో కూడిన ఉభయ సభల సంయుక్త కమిటీలు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా అనుసూచిత జాతుల సంక్షేమ కమిటీలో సభ్యుడిగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య కు చోటు దక్కడం పట్ల నందికొట్కూరు నియోజకవర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి ,మిడుతూరు టిడిపి మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమ కోసం పాటుపడుతూ రైతుల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు అనసూచిత జాతుల సంక్షేమ కమిటీలో ఎమ్మెల్యేకి చోటు దక్కడం నియోజవర్గ ప్రజలు హర్షించదగ్గ విషయం అన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు పూలమాలవేసి దుశ్యాలువతో సన్మానిస్తూ శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు



**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :** చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ విక్రమ్ పాటిల్ రౌడీ షీటర్లను హెచ్చరించారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఆదివారం పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు, నేర చరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## కాపర్ వైర్ దొంగతనం పై కేసు నమోదు



**కర్నూలు,క్రైం మేజర్‌న్యూస్ :** తాలుకా పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజా నగర్ నుండి పొలాలకు వెళ్లే కరెంటు ప్రధాన లైన్‌కు సంబంబధించిన ట్రాన్స్‌ఫారంలోని కాపర్ వైరును గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించుకొని వెళ్ళారని ఎలక్ట్రికల్ ఏఈ ఇంద్రసేనారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తాలుకా పోలీసులు తెలిపారు. తాలుకా పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆదివారం జగన్నాథగట్టు సమీపంలోని ప్రజానగర్ పొలాలకు వెళ్ళే ప్రధాన లైన్‌కు సంబంధించిన ట్రాన్స్‌ఫారంలోని రూ. 4 లక్షల విలువ చేసే కాపర్ వైర్,ఇనుప వస్తువులను దొంగిలించుకొని వెళ్ళారని ఏఈ తెలిపారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు చుట్టూ ప్రక్కల వారిని విచారించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తాలుకా ఎస్సై తెలిపారు.

## రైతులకుఎరువులు అందుబాటులో ఉంచాలి

**- వైసీపీ మండల అధ్యక్షులు**

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** రైతులకు అవసరమైన యూరియా ఎరనువులను అందుబాటులో ఉంచాలని వైసీపీ మండల అధ్యక్షులు భీమారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని 52 బసాపురం గ్రామంలో రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల్లోనూ, ఎరువుల దుకాణాల్లోను ఎరువులు అందుబాటులో ఉండేవనిర, కానీ నేడు కేవలం సొసైటీలలో ఉంచడం వలన రైతులకు సక్రమంగా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని కావాల్సినవన్ని ఎరువుల బస్తాలను ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.




రైతులకు ఎరువులను పంపిణీ చేస్తున్న నాయకులు

# జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్

**- 55 మోటర్ సైకిళ్లు, 54 క్వార్టర్ మద్యం సీసాలు, 30 లీటర్ల నాటుసారా స్వాధీనం– జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 6 పోలీసు స్టేషన్‌ల పరిధిలోని కార్డన్ సర్చ్ నిర్వహించినట్లు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. రౌడీ షీటర్లు, అనుమానితుల ఇళ్లల్లో కార్డన్ సర్చ్ నిర్వహించారు. మహానంది పోలీసు స్టేషన్ పరిధిలోని మసీదుపురం, అవుకు పోలీసు స్టేషన్ పరిధిలోని పిక్కిలపల్లితాండా, ఆత్మకూరు టౌన్ పరిధిలో కృష్ణాపురం, ఆత్మకూరు రూరల్ కొత్తపల్లి పరిధిలోని గువ్వలకుంట్ల, నందికొట్కూరు పట్టణ పరిధిలోని మల్యాల, నందికొట్కూరు రూరల్ మిడ్తూరు పోలీసు స్టేషన్ పరిధిలో ఈపన గండ్ల గ్రామంలో ఆయా పోలీసు స్టేషన్‌ల సిఐలు, ఎస్సైలు కార్డన్ సర్చ్ నిర్వహించారు. మసీదుపురం గ్రామంలో సరైన ధృవపత్రాలు లేని 5 మోటర్ సైకిళ్లు, పిక్కిలపల్లితాండాలో 8 మోటర్ సైకిళ్లు, 30 లీటర్ల నాటుసారా, కృష్ణాపురంలో 12 మోటర్ సైకిళ్లు, 4 బీర్‌లు, 4 మద్యం సీసాలు, గువ్వలకుంట్లలో 13 మోటర్ సైకిళ్లు, 15 మద్యం సీసాలు, మల్యాలలో 10 మోటర్ సైకిళ్లు, 12 మద్యం సీసాలు, ఈపనగండ్లలో 7 మోటర్ సైకిళ్లు, 21 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం ప్రజలతో సమావేశం నిర్వహించారు. సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, చైల్డ్ లేబర్, శక్తి యాప్, రోడ్డు భద్రత, తదితర వాటిపై ప్రజలకు వివరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, అనుమానితుల గురించి పోలీసులకు తెలియజేయాలని అన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ తెలిపారు. ఈ తనిఖీల్లో సిఐలు, ఎస్సైలు, పోలీసులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



వాహనాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

# ఎమ్మిగనూరు ప్రజల గుండెల్లో బీవీ.మోహన్ రెడ్డి బ్రతికే ఉన్నారు..!

- మా తండ్రి చివరి శ్వాసలోనూ ఎమ్మిగనూరు ప్రాంత ప్రజల ధ్యాసనే
- ఎంతో మంది జీవితాలను వెలుగు నింపిన వ్యక్తి బివి
- ఆయన ఆశయ సాధనతో ముందుకెళ్తాం
- సోమప్ప సర్కిల్ ను అభివృద్ధి చేస్తాం.. ఇబ్బంది అనుకుంటే జాతీయ జెండాను శివ సర్కిల్ లో ఏర్పాటు చేస్తాం
- వైసీపీ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలి
- వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** కనిపించే ప్రతి రోడ్డులో, చేసిన అభివృద్ధిలో, ప్రజల గుండెల్లో, ఎమ్మిగనూరు గాలిలో నా తండ్రి మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి బ్రతికే ఉన్నారని ఎమ్మెల్యే డాక్టర్ బివి. జయనాగేశ్వరరెడ్డి అన్నారు. ఆదివారం బివి.మోహన్ రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలో సోమప్ప సర్కిల్ లోని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం టీడీపీశ్రేణులను ఉద్దేశించి బీవీ మాట్లాడుతూ ఒక సాధారణ వ్యక్తిగా ఉండి ఎమ్మినూర్ ప్రజల ఆశీర్వాదంతో బీవీ.మోహన్ రెడ్డి తిరుగులేని వ్యక్తిగా ఐదుసార్లు ఎమ్మెల్యే గా, ఎన్టీఆర్, చంద్రబాబు మంత్రివర్గంలో పని చేశారని గుర్తు చేశారు. తన కుటుంబసభ్యుల కంటే ఎమ్మిగనూరు ప్రజలతోనే బివి మోహన్ రెడ్డికి అనుబంధం ఎక్కువగా ఉండేదని వ్యాఖ్యానించారు. పేదోడు వస్తే వారితో పాటు మా తండ్రి బీవీ క్రింద నేల మీద కూర్చుని ప్రజా సమస్యలను పరిష్కరించేవారని ఆయన గుర్తు చేసుకున్నారు.



బీవీ ఘాట్ వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే బీవీతో పాటు నాయకులు

ఎంతో మంది నాయకులకు రాజకీయ ఓనమాలు నేర్పిన గొప్ప రాజకీయ గురువు బి.వి మోహన్ రెడ్డినే అని స్పష్టం చేశారు. పద్మశ్రీ మాచాని సోమప్ప ఎమ్మిగనూరు అభివృద్ధికి బాటలు వేస్తే... అభివృద్ధిని మరింత ముందుకు తీసుకువెళ్లిన ఘనుడు నా తండ్రి బీవీనే అన్నారు. ఎమ్మిగనూరు చేనేత పితామహుడు పద్మశ్రీ మాచాని సోమప్ప సర్కిల్‌ను ఆధునికరణ చేస్తామని, జాతీయ జెండాతోసోమప్పను గౌరవిస్తేకొందరు వ్యతిరేకిస్తున్నారని, ఇబ్బంది అనుకుంటేఅతిత్వరలోనే ఎన్టీఆర్ విగ్రహాన్ని శివ సర్కిల్‌ను ఏర్పాటు చేసి అక్కడ జాతీయ జెండాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. దీన్ని వైసిపి తప్పుడు ప్రచారాలు చేస్తుందని వాటిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని, ప్రతి వార్డును బీవీ. మోహన్ రెడ్డి దీటుగా అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. నమ్ముకున్న ప్రతి కార్యకర్తను అండగా ఉంటామన్నారు. అంతకు మునుపు సభలో టీడీపీ నాయకులు ఈ ప్రాంతానికి బివి మోహన్ రెడ్డి చేసిన సేవలను, మధురస్మృతులను వారు స్మరించుకున్నారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులు, బి.వి అభిమానులు పాల్గొన్నారు.

# పేద రోగుల కోసమే ఉచిత వైద్య శిబిరాలు

- పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి

**- విజయవంతంగా 58వ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెగా వైద్య శిబిరం**

**సంజామలమేజర్,న్యూస్ః**

పేదల కోసమే కార్పోరేట్‌స్థాయి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి అన్నారు. పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటి ఆధ్వర్యంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో నిర్వహించిన 58వ మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. కోవెలకుంట్ల, సంజామల మండలం మంగపల్లె గ్రామంలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి. దస్తగిరి రెడడ్డి పర్యవేక్షణలో నిర్వహించి ఉచిత వైద్య శిబిరాన్ని శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్యాన్ని అందించేందుకే పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి నెల చివరి ఆదివారం వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తన తల్లిదండ్రుల నుండి తనకు వచ్చిన 10 ఎకరాల పొలాన్ని పేదల కోసమే కేటాయించి కార్పోరేట్‌స్థాయి ఆసుపత్రి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జన్మనిచ్చిన ఊరికి సేవ చేయాలన్నదే తన తండ్రి పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి లక్ష్యమని తెలిపారు. పేద ప్రజలకు డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి సేవలు అభినందనీయమని అన్నారు. ఇందులో కార్పోరేట్‌స్థాయి ఆసుపత్రి నిర్వహించి మెగా వైద్యశిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తున్నారని అన్నారు. తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడమేనని తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి తమ సొంత ఖర్చులతో ఉచితంగా భోజన వసతి కల్పిస్తూ మంగపల్లె గ్రామంలోని ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నామని ఆయన చేస్తున్న సేవలే శ్రీరామరక్ష అన్నారు. 55వ మెగా వైద్యశిబిరంలో 300మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు డైరెక్టర్ షేక్షావలి రెడ్డి వెల్లడించారు. ఈ ఉచిత వైద్యశిబిరం గుండె జబ్బులు, బి.పి, మోకాళ్ల నొప్పులు, కంటి వ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాధులు స్త్రీలకు సంబంధించిన వ్యాధులు, చెవి, ముక్కు, గొంతుకు , చర్మ వ్యాధులకు వైద్య సేవలు చేసే మందులను ఇస్తున్నామని తెలిపారు.

# DSC/TET ENGLISH PRACTICE QUESTIONS

**1. Hush! The child is asleep.**
1. Declarative 2. Affirmative
3. Negative 4. Exclamatory

**2. Choose the correct Exclamatory Sentence.**
1. What a witty answer did she gives!
2. What a nice picture is it!
3. How hot it is today!
4. How beautiful is she!

**3. Could you please hold my bag for a minute?**
1. Command 2. Advice
3. Request 4. Order

**4. Thank you.**
**In the given sentence the subject is :**
1. I 2. You
3. He/she
4. None of the above.

**5. Sit down.**
**The subject of the given sentence is :**
1. I 2. You
3. He/She
4. None of the above.

**6. Always keep your promise.**
1. Statement 2. Imperative
3. Wish 4. Prayer.

**7. Is he an Indian Citizen?**
1. "Wh" Question
2. Negative Imterrogation
3. Yes/No Question
4. Exclamatory sentence

**8. Be quiet or I will punish you.**
1. Imperative 2. Simple
3. Complex 4. Declarative

**9. May you always prosper in life!**
1. Possibility 2. Wish
3. Advice 4. Suggestion

**10.Kindly remember the date and time of our meeting.**
1. order 2. Advice
3. Request 4. Prayer

**11.In which sentence, each of the clauses conveys complete meaning :**
1. Complex 2. Compund
3. Complex – Compound
4. All the above.

**12.I got the book from the library, nevertheless, I had no time to read it.**
1. Simple 2. Complex
3. Compound – complex
4. Compound.

**13.Choose the simple sentence :**
1. Indu likes bananas but Bindu likes apples.
2. Rohit and Kohli starts the Indian innings.
3. I drank some milk and had a grilled Sandwich.
4. We stayed at home since the market was closed.

**14.A complex sentence should have :**
1. Only one finite verb.
2. a subordinate conjunction.
3. A coordinate
4. Two main clauses only.

**15.I ate some fruit. Make it negative interrogative.**
1. Didn't I eat any fruit?
2. Did I eat some fruit?
3. Did I not ate some fruit?
4. Don't I eat some fruit?

**16.I have a boiled egg. Make it negative.**
1. I have no a boiled egg
2. I don't have a boiled egg.
3. I didn't have a boiled egg.
4. I haven't have a boiled egg.

**17.I remember a friend of mine buying several pairs of shoes at a sale.**
1. Simple
2. Complex 3. Compound
4. Complex – Compound.

**18.Such trips are very enjoyable though they are expensive.**
1. Simple
2. Compound 3. Complex
4. Complex – Compound.

1. Simple 2. Complex
3. Compound
4. Complex-Compound

**26.All the people were shocked at the sight of this cold –blooded murder.**
1. Complex 2. Simple 3 . Compound
4. Complex-Compound.

**27.After the terrible tempest, the half-sunk sailing boat was unusable.**
1. Complex-Compound
2. Complex 3. Compound
4. Simple

**28.This is the peaceful place where I do morning walk every day.**
1. Simple
2. Compound 3. Complex
4. Complex-Compound

**29. Who will follow the prime minister**




# Sentences

**19.We feel proud of our culture which is very great.**
1. Simple 2. Complex
3. Compound
4. Complex – Compound.

**20.A police man questioning the man. Choose the auxiliary verb to make an Yes/No Question.**
1. Does 2. Do
3. Is 4. Are

**21.The farmers who live in the village are honest.**
1. Simple 2. Complex
3. Compound
4. Complex – compound

**22.They were punished because they had come late.**
1. Compound-complex 2. Compound
3. Simple 4. Complex.

**23.Listen to me carefully, or leave the class.**
1. Simple 2. Complex
3. Compound 4. Declarative.

**24.Watching the enranged bull chasing him, he ran with all his might.**
1. Simple 2. Complex
3. Compound
4. Complex-Compound

**25.The sun rose and the dog disappeared.**

**when he retires?**
1. Simple
2. Complex 3. Compound
4. Complex-Compound

**30.I hated the show but it has a large following.**
1. Simple 2. Complex
3. Complex-Compound 4. Compound

**31.Choose the incomplete statement.**
1. Nobody was inside.
2. that I have ever seen.
3. I was surprised.
4. She told me that she was my fan.

**32.Krishna's Mother asked me if I knew where he was.**
1. Simple 2. Complex
3. Compound
4. Complex-Compound

**33.Despite the risk of being bullied, his parents insisted on his attending mainstream school.**
1. Simple 2. Compound
3. Complex-Compound 4. Complex.

**34.He taught me how to teach. (Interrogative)**
1. Does she teach me how to teach?
2. Did he teach me how to taught?
3. Did he taught me how to teach?
4. Did he teach me how to teach?

**35.His distraught mother couldn't bring herself to hold him until he was four months old.**
1. Simple 2. Complex
3. Compound
4. Complex-Compound

**36.Choose the compound sentence.**
1. He is too fat to walk.
2. All but Rahul were present.
3. I have not seen for ten months.
4. I wrote to her, but she did not reply.

**37.Cows do not eat the grass. Make it interrogative.**
1. Do cows not eat the grass?
2. Don't cows eat the grass.
3. Do cows eat not the grass?
4. Don't cows not eat the grass.

**38.He does not run fast. (Positive)**
1. He ran fast 2. He runs fast.
3. He does runs fast
4. He did run fast.

**39.I want a medical advice. (Negative)**
1. I do not wanted a medical advice.
2. I did not want a medical advice.
3. I do not want a medical advice.
4. I did not wanted a medical advice.

**40.Did she hate fighting? (General)**
1. She hates fighting.
2. She hated fighting.
3. She hate fighting.
4. She will hated fighting.

**41.How beautiful it is! (Assertive)**
1. It is beautiful
2. It was very beautiful.
3. It is very beautiful
4. It is so beautifully.

**42.You have done a wonderful job! (Exclamatory)**
1. What a job you have done!
2. What a wonderful job have you done!
3. What a wonderful job you done have!
4. What a wonderful job you have done!

**43.Oh no! Karthik has failed in English. (Assertive)**
1. It was sad that Karthik has failed in English.
2. It is very sad that Karthik has failed in English.
3. It is sad that Karthik has failed in English.
4. It was very sad that Karthik has failed in English.

## ANSWERS

1)4, 2)3, 3)3, 4)1, 5)2, 6)2, 7)3, 8)1, 9)2, 10)3, 11)2, 12)4, 13)2, 14)2, 15)1, 16)2, 17)1, 18)3, 19)2, 20)3, 21)2, 22)4, 23)3, 24)1, 25)3, 26)2, 27)4, 28)3, 29)2, 30)4. 31)2 32)2, 33)1, 34)4, 35)2, 36)4, 37)1, 38)2, 39)3, 40)2, 41)3, 42)4, 43)2



Karthik Nitturu
English Faculty
Anantapur .

# క్యూబాకు సంఘీభావం తెలుపుదాం..అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిద్దాం



క్యూబా దేశానికి సంఘీభావంగా విరాళాలు సేకరిస్తున్న రైతు సంఘం నాయకులు

**పాములపాడు,మేజర్‌న్యూస్ :** అమెరికా ఖండంలోని ఏకైక సోషలిస్టు దేశమని ప్రపంచ కార్మికవర్గానికి క్యూబాస్ఫూర్తిదాయకమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజశేఖర్, జిల్లా నాయకులు బిరామేశ్వరరావు లు అన్నారు. క్యూబాకు సంఘీభావం తెలిపేందుకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పాములపాడు మండలంలోని లింగాల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలోవిరాళాలు సేకరించడం జరిగింది.ఈసందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజశేఖర్ బి రామేశ్వరావులు మాట్లాడుతూ విద్యా వైద్యం పూర్తిగా ప్రజల హక్కు నేటికీ ఒక్క శాతం కూడా ప్రైవేట్‌రంగం క్యూబాలో అడుగుపెట్టలేకపోయిందని వారు గుర్తు చేశారు. సోషలిస్టు విధానాలను సంపూర్ణంగా అమలు చేస్తున్న అమెరికా ఖండంలో ఉన్న ఏకైక సోషలిస్ట్ దేశం క్యూబా అని వారు పేర్కొన్నారు ప్రపంచమంతా మానవత్వం అంటే ఏమిటో ఆపదలో ముఖ్యంగా 2020 సంవత్సరంలో సంభవించిన ప్రపంచాన్ని కకావికలం చేసిన కోవిడ్ కాలంలో తమ సత్తాను చాటి వైద్యాన్ని అందించడంలో ప్రపంచానికి దివిటిగా మారిన దేశం క్యూబా అని కోవిడ్ కాలంలో ఏకంగా 52 దేశాలకు ప్రత్యక్షంగా మందులు వైద్య పరంగా సేవలు అందించి క్యూబా సహాయపడిందని అన్నారు. అనేక దేశాలకు వేలాది మంది వైద్యులను పంపించిన దేశం క్యూబా అని కొనియాడారు. బ్రిటన్ దేశపు ప్రయాణికుల ఓడను కోవిడ్ ఉందనే కారణంతో బ్రిటన్ లోనే ఏ పోర్టులోకి అనుమతించకపోతే క్యూబా తమ దేశానికి ఆ చెప్పును( హవానా) ఆహ్వానించివైద్యం చేసి తిరిగిపంపిన ఘనత క్యూబాదిఅని అన్నారు. కావున సోషలిస్టు క్యూబా ప్రజలను ఆదుకోవడం నేడు ప్రపంచ కార్మిక,రైతు, ప్రజల కర్తవమని అన్నారు. ఢిల్లీలో ఏర్పడిన క్యూబా సంఘీభావ కమిటీ సంఘీభావ నదికి పిలుపునివ్వడం జరిగింది దీనికి స్పందనగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సంఘీభావనిధి సేకరణ కార్యక్రమానికి విరాళాలు అందించి తోడ్పడాలనిఅమెరికా సామ్రాజ్యవాధాన్ని వ్యతిరేకించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంమండల కార్యదర్శి టి వెంకటేశ్వరరావు, నాయకులు బాల యేసు, ఎస్ ఆర్ రమణ, టైలర్ రమణ, రాజు, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో దివంగత రాష్ట్రపతి డా.ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు


డాక్టర్. ఎపిజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** భారత దేశ 11వ రాష్ట్రపతి మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా భారతరత్న డాక్టర్. ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఆళ్లగడ్డ టౌన్ సిఐ ఎం యుగంధర్, ఆళ్లగడ్డ ప్రముఖ వైద్యులు డాక్టర్. సి రామగోపాల్ రెడ్డి, ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల కే పి జి హై స్కూల్ విద్యార్థులు హెచ్‌ఎం రఫీ ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న భారతరత్న ఏపీజే అబ్దుల్‌కలాంవిగ్రహానికి పూలమాల అర్పించారు. అనంతరం ఏపీజే అబ్దుల్ కలాం అమర్ రహే భారత్ మాతాకీ జై భారత్ వందేమాతరం అంటూ నినాదాలతో వారికి ఘనమైన నివాళి అర్పించి దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు.ఈసందర్భంగా సిఐఎం యుగంధర్ మాట్లాడుతూ నిస్వార్ధంగా తన జీవితం దేశానికి అంకితం చేసిన మహనీయుడు డా. ఏపీజే అబ్దుల్ కలాం భారతీయుల గుండెలలో చిరస్మనీడిగానేటి మహాత్ముడుగానిలిచిపోయారన్నారు.ఏపీజే అబ్దుల్ కలాం రక్షణ రంగంలో మరియు అంతరిక్ష రంగంలో చేసిన కృషి భారతదేశ ఖ్యాతిని ప్రపంచ స్థాయికి చాటి చెప్పిన గొప్ప శాస్త్రవేత్త అని కొనియాడారు. డాక్టర్.రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రజల రాష్ట్రపతిగా దేశానికి చేసిన సేవలు మహోన్నతమైనవి ఆయన జీవిత చరిత్ర మార్గదర్శకం అన్నారు. అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు అమీర్ భాష మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం శాస్త్ర సాంకేతిక రాజకీయ రంగంలో తనదైన చెరగని ముద్రవేశారన్నారు.

# బీసీల ఐక్యతను చైతన్యవంతం చేయాలి

– ఢిల్లీలో శంఖారావం పూరించాలి
– జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు


సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగేశ్వరయాదవ్

**ఆదోని, మేజర్ న్యూస్ :** బీసీల ఐక్యతను చైతన్యవంతం చేయాలని, ఢిల్లీలోజరిగేజంతర్‌మంతర్‌లో శంఖారావం పూరించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగేశ్వరయాదవ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక భీమాస్ ఫంక్షన్‌హాలులో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నీలకంఠప్ప, ఎం.డి. బసవరాజ్‌స్వామి, విరుపాక్షయ్యస్వామిఅధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగేశ్వరయాదవ్ మాట్లాడుతూ, 60 సంవత్సరాలైనా బీసీలకు చిన్న చిన్న పదవులతోనే కాలక్షేపం చేస్తున్నారని ఏద్దేవాచేశారు.బీసీలు అన్ని కులాలకు సముచిత స్థానం కల్పించి,పదవులు కేటాయించాలన్నారు. ఆదోనిలో బీసీల ఐక్యతను చాటుకోవాలని, మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పి స్తామని చెప్పి మాటలవరకే పరిమితమయ్యారన్నారు. పురుషులకు, బీసీ ఉద్యోగస్థులకు ప్రత్యేక చట్టాన్ని కేంద్రంలో నిర్వహించాలన్నా రు. అనంతరం ఆగస్టు 18,19వ తేదిన ఢిల్లీలో జరిగే జంతర్ మంతర్‌లో బీసీల సత్తా చూపాలని, బీసీ గర్జనకు అధిక సంఖ్యలో బీసీలు తరలిరావాలని ఆయన కోరారు. బీసీ సంఘం నాయకులు సాకరేమల్లేశ్వరరావు,సరళేగోవిందరావు,మురళీధర్‌గౌడ్, హుసేనప్ప యాదవ్,రామునాయక్‌యాదవ్,రమేష్ యాదవ్, నరేంద్ర, అనిమిరెడ్డి,ఇస్వీశేక్షావలి,కేశవ్, సూరి, వీరాంజనేయులు, రామకృష్ణ రఘు, గోపాల్,శేఖర్,ఉరుకుంద,ఈరన్న,మద్దిలేటి, రంగనాయక్ యాదవ్, రాముడు,గురుదేవ్, జంబయ్యస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు చంద్రబాబు తోనే సాధ్యం

**దేవనకొండ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలంటే అది కేవలం మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని రాష్ట్ర మహిళా నాయకులు వైకుంఠం జ్యోతి ప్రసాద్,కప్పట్రాళ్ల బొజ్జమ్మ అన్నారు.సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడుతో కలిసి పాల్గొన్నారు.ముందుగా ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాల గురించి వివరించారు.అనంతరం వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో మాయ మాటలు చెబుతూ ప్రజలను మోసం చేశారని కాబట్టి వారికి రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు.అదే మన తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి బిడ్డను చదివించాలనే సంకల్పంతో ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా 13 వేలు ఇవ్వడం జరిగిందన్నారు.అదే విధంగా ఆగస్టు 2వ తేదీన రైతులకు అన్నదాత సుఖీభవ పథకం మరియు ఆగస్టు15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోలంట్ల తిమ్మప్ప,చిన్న వెంకప్ప,రాజు,మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు,మల్లికార్జున గౌడ్,రామారావు నాయుడు,ఉచ్చిరప్ప, నాగరాజు గౌడ్,రాజగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు డీఎస్పీల మృతి దురదృష్టకరం.. గిత్త




**పగిడ్యాల మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలంలోని కైతాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇంటలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్‌లో పనిచేస్తున్న ఇద్దరు డీఎస్పీలు చక్రధరరావు, శాంతారావు మృతి పట్లఆదివారం నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇద్దరు డీఎస్పీల మృతి దురదృష్టకరమన్నారు. ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మలు శాంతించాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .ప్రమాదంలో గాయపడిన అదనపు ఎస్పీ కె .రాంప్రసాద్ మరియు డ్రైవర్ నరసింహాలు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** ఎమ్మిగనూరు మండలం బోడబండ గ్రామంలోని వెటర్నరీ కాలేజ్ వెనుక ఉన్న సమీపంలోని అడవిలో వేప చెట్టుకు యువకుడు ఉరివేసుకొని యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. యువకుడు చేతికి డోంట్ షో యూ పెయిన్‌టూ ఎనీవన్ వ్రాసుకున్నాడు. గుడికల్లు గ్రామానికి చెందిన బోయ ప్రవీణ్‌గా గుర్తించారు. రూరల్ ఎస్‌ఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కూటమి అసమర్ధ పాలన ఎండగట్టండి.. బుట్టా

**నందవరం,మేజర్ న్యూస్ :** గ్రామ గ్రామంలో వైసీపీ కార్యకర్తలను కాపాడుతూ వాళ్ళ సమస్యలు తెలుసుకుంటూ ఐక్యంగా ఉండి స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు వచ్చే 2029 ఎన్నికలలో ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్రంలో కూటమి పాలనను ఇంటింటి ప్రచారంలో ఎండగట్టాలని ఎమ్మిగనూరీరు నియోజకవర్గం వైకాపా కన్వీనర్ మాజీ ఎంపీ బుట్టా రేణుక పిలుపునిచ్చారు.ఆదివారం నందవరం మండల కేంద్రంలో మునిస్వామి సినిమా టాకీస్ హాల్ లో మండల విస్తృత స్థాయి బాబు షూరిటీ మోసం గ్యారంటీ బాబు మేనిఫెస్టో రీ కాలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు ముందుగా శివాలయంలో ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసే పరిపాలనకు గతంలో వైసీపీ పరిపాలనలో జగన్మోహన్ రెడ్డి చేసిన పరిపాలనకు తేడా ప్రజలకు వివరించాలన్నారు., ఎన్నికల ముందు అధికారం కోసం చంద్రబాబు అనేక హామీలు ఇచ్చారు,కాని ఇప్పుడు ఏడాది గడిచినా వాటిని అమలు చేయలేదన్నారు ,రైతులను మోసం చేసిన కూటమి ప్రభుత్వం ఇన్సూరెన్స్ పేరు తో రైతులు ఒక్క హెక్టరుకు 2500 వరకు చెల్లించాలని,చెల్లించిన ఇన్సూరెన్స్ వస్తుందో లేదో అర్థం కాని పరిస్థితిలకు రైతులను నెట్టేస్తున్నారని ఆరోపించారు. పడుతున్నారని,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రైతుల ఒక్క రూపాయి చెల్లిస్తే ఇన్సూరెన్స్ వర్తించిందని గుర్తు చేశారు,ఇప్పుడున్న ఈ కూటమి ప్రభుత్వంలో ఒక్క యూరియ బస్త కావాలంటే ఉదయం నుంచి రైతులు లైన్ లో నిలబడాలి నిలబడాల్సి వస్తుందన్నారు.ఆడబిడ్డ నిధి అని హామీ ఇచ్చి ఇప్పుడు అమలు చేయమంటే రాష్ట్రాన్ని అమ్మేయాలని అంటు ఒక మంత్రి మాట్లాడం విడ్డూరంగా ఉందన్నారు. 30 సంవత్సరాలు అనుభవం అని చెప్పుకునే మీకు అప్పుడు తెలియలేదా అని,బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణం అని హామీ ఇచ్చి ఇంతవరకు అమలు చేయలేదు అని దుయ్యబట్టారు. 20 లక్షల ఉద్యోగాలు అందిస్తామని యువతను మోసం చేసి ఎన్నికల హామీలు ఇచ్చిన నిరుద్యోగ భృతి 3000 రూపాయలను అటకెక్కించారు అన్నారు. బీసీ లకు50 సంవత్సరాలకె పింఛన్ ఇస్తామని ఇప్పటి వరకు ఇది అమలు చేయలేదని విమర్శలు చేశారు. మోసకారి చంద్రబాబు మోసం చేయడంలో దిట్ట అని ఈవిషయాలన్నీ ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు.అలాగే కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టాలని అని వైఎస్సార్సీపీ ర్సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ అనే ప్రజలకు ఇచ్చిన ప్రతులను క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే చంద్రబాబు మోసాలు తేటతెల్లమవుతాయని వెల్లడిం చారు. కూటమి ప్రభుత్వాన్ని నిలదీసే విధంగా ప్రజలకు ప్రతి కార్యకర్త అవగాహన కల్పించి వైసీపీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు గడపగడపకు తిరిగి వైసిపి బలోపేతం చేసి రానన్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యతతో ప్రతి అడుగు ముందుకే య్యాలన్నారు. ఈ కార్యక్రమంలో బుట్టనీలకంఠప్ప వైకాపా శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎంపి బుట్టా రేణుకా

సూర్య
సోమవారం 28 జూలై 2025

# జీడీపీని చేరిన హంద్రీనీవా నీరు

- ఇరిగేషన్ ఈఈ పాండురంగయ్య
- హంద్రీనీవా నుంచి 100 క్యూసెక్కుల నీరు విడుదల
- ఆదివారం ఉదయం జీడీపీకి చేరిన 60 క్యూసెక్కులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** హంద్రీనీవా మెయిన్ కాలువ (హెచ్ఎన్ఎస్) నుంచి విడుదల అయిననీరు ఆదివారం గాజులదిన్నె ప్రాజెక్టుకు చేరినట్లు ఇరిగేషన్ ఈఈ పాండురంగయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ హంద్రీనీవా నుంచి జీడీపీ ప్రాజెక్టుకు 100 క్యూసెక్కుల నీరు విడుదల కాగా దారిలో వేస్టేజ్ కింద 40 క్యూసెక్కులు ఆవిరి కాగా 60 క్యూసెక్కుల నీరు జీడీపీని చేరాం యి. అలాగే తుంగభద్ర దిగువ కాలువ నుంచి గత వారం రోజులుగా రోజుకు 60 క్యూసెక్కుల ప్రకారం జీడీపీ కి విడుదల చేశారు. దీంతో హంద్రీనీవా, ఎల్లెల్సీ నీరు మొత్తం కలసి 120 క్యూసెక్కుల నీరు జీడీపీని చేరుతున్నాయి. దీంతో ప్రాజెక్టు కింద ఉన్న తాగునీట పథకాలకు ఇబ్బందిలేదని ఈఈ తెలిపారు. జీడీపీ లో కేవలం ఒక్క టీ ఎంసీ నీరు మాత్రమే ఉందన్నారు. అలాగే ఎల్లెల్సీ నుంచి గోనెగండ్ల ఎస్కేప్ చానల్ ద్వార రోజుకు 60 క్యూసెక్కుల నీరు జీడీపీ విడుదల అవుతున్నాయి. అయితే ఇప్పటి వరకు జీడీపీ ఎగువ ప్రాం తాలలో వర్షాలు కురియక పోవడంతో వరద నీరు వచ్చి చేరలేదు.


ఎల్లెల్సీ నుంచి జీడీపీ కి విడుదల చేసిన నీరు

# నేడు నంద్యాలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి రాక

- నంద్యాల కాషాయమయం
- అభిరుచి మధు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు

**నంద్యాల,మేజర్‌న్యూస్ బ్యూరో :** రాష్ట్ర బీజేపీ రథసారథి పివిఎన్ మాధవ్ సోమవారం నంద్యాల జిల్లాకు రానున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత రాష్ట్ర వ్యాప్త పర్యటనకు ఆయన శ్రీకారం చుట్టారు. మూడు విడతల్లో 13 జిల్లాల్లో ఆయన పర్యటించనున్నారు. ఆదివారం కడప జిల్లాలో పర్యటించిన ఆయన రాత్రి ప్రొద్దుపోయిన తర్వాత నంద్యాలకు చేరుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడి పర్యటన నేపథ్యంలో నంద్యాల జిల్లా కేంద్రం కాషాయమయంగా మారిపోయింది. బీజేపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. మాధవ్ కు నంద్యాల జిల్లాలోకి ప్రవేశించిన తర్వాత ఆయన పర్యటించిన ప్రాంతాల్లో స్వాగత ఏర్పాట్లు చేశారు. నంద్యాలలోని సూరజ్ హోటల్‌లో ఆయన బస చేస్తారు. ఉదయం 7 గంటలకు ఆయన పర్యటన ప్రారంభం అవుతుంది. రాత్రి 10 గంటల వరకు ఆయన నంద్యాల జిల్లాలోనే ఉంటారని పార్టీ శ్రేణులు తెలిపాయి. సోమవారం ఉదయం 7 గంటలకు బ్రహ్మానందీశ్వరస్వామి దేవాల యం సమీపంలో ఛాయ్‌పై చర్చా కార్యక్రమంలో పాల్గొంటారు. స్థానిక సమస్యలపై ప్రజలతో ముచ్చటిస్తారు. జిల్లా పార్టీ కార్యాలయంలో 9 గంటలకు అల్పాహారం చేసి కొద్దిసేపు గ్రామస్థాయి నాయకులతో ముచ్చటిస్తారు. పద్మావతినగర్ ఆర్చి నుంచి పట్టణంలో శోభాయాత్ర ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి మున్సిపల్ కార్యాలయం మీదుగా కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసిన సౌజన్య ఫంక్షన్ హాల్ వరకు పార్టీ శ్రేణులతోయాత్ర సాగుతుంది. మధ్యాహ్నం 11 గంటల నుంచి 12 గంటల తర్వాత కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. అక్కడే భోజనం చేసిన తర్వాత పార్టీ కార్యాలయంలో మధ్యాహ్నం 4 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గంటల సేపు మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ప్రముఖ విద్యా సంస్థల అధినేత డా.జి.రామకృష్ణారెడ్డి నివాసంలో మేధావులు, వ్యాపార వర్గాలతో పార్టీలకు అతీతంగా ఆత్మీయ సమావేశంలో పాల్గొంటారు. అక్కడి నుంచి ఆయన రాత్రి ప్రొద్దుపోయిన తర్వాత కర్నూలు జిల్లా పర్యటనకు బయలుదేరి వెళ్తారు.


రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పివిఎన్ మాధవ్

**బీజేపీ అద్యక్షుడికి ఘన స్వాగతం :** నంద్యాల జిల్లా పర్యటనకు వచ్చిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌కు చాబోలు బైపాస్ వద్ద ఘన స్వాగతం పలికారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో రాయలసీమ జోనల్ ఇన్‌చార్జి బిట్రా శివ నారాయణ నంద్యాల జిల్లా ఇన్‌చార్జి పోతుగడ్డ రమేష్ నాయుడు, బీజేపీ సీనియర్ నేతలుమేడా మురళీధర్, కశెట్టి కృష్ణమూర్తి, మహిళా నేత షబానాతోపాటు జిల్లా ఉపాధ్యక్షులుఎస్వి రమణ, నిమ్మకాయల సుధాకర్, చాందిని,మురళీధర్ చౌదరి, ఉపేంద్రనాథ్‌రెడ్డి, రవికుమార్, ప్రధాన కార్యదర్శులు కిరణ్, కశెట్టి చంద్రశేఖర్, శివ కృష్ణ యాదవ్, కార్యదర్శులు నాగమోహన్, జయలక్ష్మి, భరత్‌కుమార్, ముని ప్రియారెడ్డి, శంకర్ గౌడ్, రోజమ్మ, జిల్లా కోశాధికారి పసుపులశివసాయి, మీడియా జిల్లా కన్వీనర్ నాగేశ్వరరావు,జిల్లా ఐటి కన్వీనర్ వీరేష్‌కుమార్‌లు ఆయనకు స్వాగతం పలికారు.

# సైబర్ ఉచ్చులో పడి రూ.11 లక్షల 80 వేలు మాయం..

**సూరి మల్లికార్జున బ్యాంకు ఖాతాలో ఉన్న నగదు మాయం..**
**సైబర్ పోలీసులకు పిర్యాదు చేసిన బాధితుడు..**
**కర్ణాటకలో హెచ్ డిఎఫ్‌సి బ్యాంకు నుండి మాయం..**

**హాలహర్వి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన హాలహర్వికి చెందిన కురువ సూరి మల్లికార్జున కర్ణాట కలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంకులో తన పొలాన్ని తాకట్టు పెట్టి రూ.11 లక్షల 80 వేలు అప్పుగా తీసుకు న్నాడు.అయితే డబ్బు అకౌంట్‌లో ఉంచుకొని పని చేయడానికి హైదరాబాద్ వెళ్ళాడు.ఈ నెల 18 వ తేది తన మొబైల్ సిమ్ బ్లాక్ కావడంతో కొత్త సిమ్ కోసం ప్రైవేట్ కంపెనీకి వెళ్ళాడు. అక్కడఆయన బొటనవేలి ముద్ర పడడం లేదని చెప్పారు. వెంటనే ఆధార్ అప్ డేట్ కోసం కేంద్రానికి వెళ్లి ఆధార్ చేయించుకున్నాడు.మళ్లీ సిమ్ కోసం వెళ్లగా ముద్రలు తీసుకోకపోవడంతో మళ్లీ ఆధార్ సెంటర్‌కు వెళ్ళాడు.అక్కడ సరిగ్గాఉన్నాయని తెలిసి బ్యాంకు వారిని సంప్రదించగా మీఖాతాల్లో నగదుట్రాన్స్‌ఫర్ అయ్యిందని తెలపడంతోమొదట బళ్లారిసైబర్ కార్యాలయంకు వెళ్లగా వారు ఏపీ లో పిర్యాదు చేయమని చెప్పడంతో కర్నూలు సైబర్ పోలీసు కార్యాలయంలో పిర్యాదు చేసినట్లు బాధితుడుసూరిమల్లికార్జున తెలిపారు.అయితే తాను నివాసం ఉండే పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేయమని చెప్పగా హాలహర్వి పోలీసులకు పిర్యాదు చేయగా ఎస్సై మారుతి ఉన్నతాధికారులు సలహాతో కేసు నమోదు చేస్తామని తెలిపినట్లు తెలిపారు. తన సెల్‌కు వచ్చిన ఏపికెఫైల్‌ను ఓపెన్ చేయడంతో తన ఖాతాలో నగదును 18,20 వ తేదీలలో ఉత్తర ప్రదేశ్‌లో శాని అహిర్వర్ అనేవ్యక్తి 10 మంది ఖాతాలకు మళ్లించినట్లు తెలిసింది. కావున హైదరాబాద్‌లో హమాలి పని చేసుకొని జీవనం చేస్తున్న తనకు పోయిన సొమ్మును తిరిగి ఇప్పించవలసిందిగా కోరుచున్నట్లు బాధితుడు పోలీసులను కోరారు.


సైబర్ నేరగాళ్లు నగదును ట్రాన్స్‌ఫర్ చేసిన లిస్ట్


బాధితుడు సూరి మల్లికార్జున

# ఘనంగా లక్ష్మీ నరసింహస్వామి కళశ ప్రతిష్ఠ కార్యక్రమం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** కొలిమిగుండ్ల గ్రామంలో లక్ష్మీ నరసింహస్వామి నూతన విగ్రహాలను ఏర్పాటు చేస్తున్న సందర్భం గా లక్ష్మీనరసింహ స్వామికి జీర్ణోధ్ధారణ నిర్వహించి గ్రామంలో నూతన కళశాలను రామ్‌కో వారి సహకారంతో గ్రామ పెద్దల సమక్షంలో కళశాలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళశాలను గ్రామోత్సవం నిర్వహించారు. స్వామి వారికి లక్ష్మీ నరసింహ స్వామి కొండ మీద సాయంత్రం నుండి తిరుపతి వారి వేద పండితులచే విష్ణుసహస్త్రనామ పారా యణం, ఆచార్య అనుజ్ఞ , విష్వక్సేనపూజ, పుణ్యహావాచనము, రక్షా బంధనము, ఋత్విక్ వరణం, మృత్సంగ్రహం, అంకురారోపణం, అంకురార్పణ హోమం, తీర్థప్రసాద గోష్టి కార్యక్రమాలు నిర్వహించారు.


కళశ ప్రతిష్ట దశ్యం





